


తెలుగు దిన పత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

## నిజామాబాద్

శనివారం 02 మార్చి 2024 పేజీలు 8



ప్రతి అక్షరం - ప్రజల కోసం

ప్రజాజ్యోతి

తెలుగు దినపత్రిక

జర్నలిస్టులు కావలెను

మీకు "రాసే దమ్ముందా...? అయితే రండి...

ఎవరికి కోమ్ముకాయకుండా నిజాన్ని నిర్భయంగా వార్తలు రాసే దమ్ముందా..? అయితే రండీ కలిసి పనిచేద్దాం.16 ఏళ్లుగా నిరంతరంగా ప్రజల గొంతుకై నడుస్తున్న "ప్రజాజ్యోతి" దిన ప్రతిక కుటుంబంలో పనిచేద్దాం ఎలాంటి టార్గెట్లు, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా జర్నలిస్టుగా వెలుగొందుదాం.

- డిజిటల్ మిడియాలో ఎప్పటికప్పడు వార్తలను ప్రజల ముందు ఉంచుతుదాం.
- నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ప్రత్యేకం 12 పేజీలతో మీ ముందుకు వస్తుంది.

నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలోని అన్ని డివిజన్ స్థాయి, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గ (ఆర్.సి) స్థాయి రిపోర్టర్లు కావలెను. నిజామాబాద్ సిటి, నిజామాబాద్ కలెక్టరేట్, నిజామాబాద్ క్రైం, నిజామాబాద్ రూరల్, మోపాల్, ఇందల్వాయి, జక్రాన్‌పల్లి, వేల్పూర్, కమ్మర్‌పల్లి, ఏర్గట్ల, ముప్కాల్, మెండోరా, ఆర్మూర్ టౌన్, ఆర్మూర్ రూరల్, నవీపేట్, బోధన్ టౌన్, బోధన్ రూరల్, సాలూరా, వర్ని, పోతంగల్, మోస్రా, చందూర్ మండలాల్లో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను. వారి వారి అర్హతుల,అవగాహనను బట్టి గౌరవ వేతనం ఇవ్వబడును.

www.prajajyothinews.com www.epaperprajajyothinews.com

సంప్రదించవలసిన నెంబర్లు : ఎడ్ల సంజీవ్ బ్యూరో ఇంచార్జ్ నిజామాబాద్ ఉమ్మడి జిల్లా. సెల్: 9059330305


# ప్రజాపాలన సేవా కేంద్రాలను సత్వరమే నెలకొల్పాలి

**ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి**

**పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశం**



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 01:** వివిధ వర్గాల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం కింద అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా కృషి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి కలెక్టర్లకు సూచించారు. మహాలక్ష్మి, గృహాజ్యోతి పథకాల ద్వారా అర్హత కలిగిన వారందరు ప్రయోజనం పొందేలా అన్ని ఎంపీడీఓ కార్యాలయాలు, మున్సిపల్ వార్డు ఆఫీసులలో సత్వరమే ప్రజాపాలన సేవా కేంద్రాలను నెలకొల్పాలని ఆదేశించారు. రాష్ట్ర డీ.జీ.పీ రవిగుప్తాతో కలిసి శుక్రవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, సీ.పీలు, ఎస్పీలతో సి.ఎస్ సమీక్ష నిర్వహించారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా దరఖాస్తులు చేసుకోలేకపోయిన అర్హులైన వారితో పాటు, దరఖాస్తులలో సరైన వివరాలు నమోదు చేయని వారి కోసం ప్రజాపాలన సేవా కేంద్రాలను యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేయాలని సూచించారు. కొత్తగా ఏర్పాటైన పలు మండలాలలో ఎంపిడిఓ కార్యాలయాలు లేనందున, అలాంటిచోట తహశీల్ ఆఫీసులలో ప్రజాపాలన

మిగతా 2లో..

# సారూ.. జర ఇదర్ దేకో....

- త్రాగు నీరు రాకపోవడంతో కాలనీవాసులు ఇబ్బందులు....
- చాలా చోట్ల మిషన్ భగీరథ పైప్ లైన్ లీకెజీలు...
- నిద్రమత్తులో గ్రామ పంచాయతీ అధికారులు, ప్రత్యేకాధికారి, మిషన్ భగీరథ అధికారులు.....



**రుద్రూర్, మార్చ్ 1 (ప్రజా జ్యోతి) :** అసలే ఇప్పుడు రాబోయేది వేసవికాలం కావడంతో గ్రామాలల్లో త్రాగు నీటి ఎద్దడి లేకుండా చూడాల్సిన అధికారులు త్రాగు నీటి గురించి పట్టించుకోవడం లేదని

మిగతా 2లో..



## ఇందూర్ బ్లడ్ బ్యాంకు సెంటర్ ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 01:** ద్వారకానగర్ లొ భువన సమేక ట్రస్ట్ నూతనంగా ఏర్పాటు చేసిన ఇందూర్ బ్లడ్ బ్యాంకు ను అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ప్రారంభించారు అనంతరం ధన్ పాల్ మాట్లాడుతు మొదటగా ఇందూర్ పేరుతో బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేసిన యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలుపుతు మానవ సేవే మాధవ సేవ అనే విదంగా రక్తదానం అన్ని ధానాలలో కన్న మిన్న అని, రక్త దానంతో ఒక మనిషి

మిగతా 2లో..

## జూనియర్ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

**కామారెడ్డి, మార్చి 1, (ప్రజాజ్యోతి ) :** కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని శుక్రవారం కామారెడ్డిజిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణ తీరు, విద్యార్థుల హాజరు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో ఏర్పాటు చేసిన మౌలిక వసతులను పరిశీలించారు. పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి షేక్ సలాం, డిపార్ట్మెంటల్ అధికారులు పాల్గొన్నారు.



# హరితహారంలో విషపు మొక్క

- పక్షులు వాలని మొక్కపై మక్కువ ఎందుకో?...
- వీటితో పర్యావరణానికి హాని...
- క్యాన్సర్, శ్వాసకోశ, గుండె వ్యాధులకు మూలం..
- కరోనా లేక కార్పసా...
- నాటింది లెక్కల కోసమేనా.. ప్రజా ఆరోగ్య అవసరం లేదా..
- కోనో పేరు చెబితే అనేక దేశాలు బెంబేలు...
- ఈ మొక్కలతో భవిష్యత్ తరాలకు ముప్పే...
- వీటిని వెంటనే తొలగిస్తే ప్రజలకు ఎంతో మేలు....
- పట్టించుకోని ప్రత్యేకాధికారులు....





**రుద్రూర్, మార్చ్ 1 (ప్రజా జ్యోతి) :** ఆ మొక్క చూసేందుకు ఎంతో అందంగా ఉంటుంది. నాటితే ఏపుగా పెరుగుతుంటాయి. కొద్ది రోజుల్లోనే గుబురుతో మొత్తం కమ్మేస్తాయి. చల్లని గాలినిస్తాయి. సేద తీరేందుకు మంచి నీడను కూడా ఇస్తాయి. కానీ ప్రజల ఆరోగ్యానికి నష్టం చేస్తుందని ప్రపంచంలో అనేక దేశాలు నిషేధించిన మొక్క అయిన మన తెలంగాణ రాష్ట్రంలో విచ్చలవిడిగా నాటేస్తున్నారు. హరితహారంలో భాగంగా రుద్రూర్ మండల కేంద్రంలోని రాయకూర్ క్యాంప్ గ్రామంలో గల పల్లె ప్రకృతి వనంతో పాటు మండల కేంద్రంలోని పలు పల్లె ప్రకృతి వనాలల్లో ఈ విషపూరిత మొక్కలు నాటారు. ఆ చెట్టు గాలి పీల్చితే అనారోగ్యం పాలు కావాల్సిందే. ముట్టుకుంటే అంతే సంగతులు, ఆ మనిషి ఒళ్లంతా ఎలర్జీ లక్షణాలు ఏర్పడతాయి. నీడన ఉంటే శ్వాస కోసం ఇబ్బందులు కలుగుతాయి.

మిగతా 2లో..

# సాయా.. జర ఇదర్ దేకో....

(మొదటిపేజీ తరువాయి..)

కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. రుద్రూర్ మండల కేంద్రంలోని 10 వ వార్డులో గత ఇరవై రోజుల నుండి త్రాగు నీరు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. గ్రామ పంచాయితీ కార్యాలయాలలో ప్రత్యేక అధికారులను నియమించిన కూడా ఫలితం లేకుండా పోయిందన్నారు. పంచాయతీ పాలన గాడి తప్పుతుందని కాలనీవాసులు మండిపడుతున్నారు. 10 వ వార్డులో త్రాగు నీటి సమస్యపై గ్రామ పంచాయతీ అధికారులు, సిబ్బంది పట్టించుకోవడం లేదన్నారు. అదేవిధంగా ప్రత్యేక అధికారి కూడా గ్రామంలోని సమస్యలపై దృష్టి సారించకుండా నిర్లక్ష్యం వహిస్తూ నిద్రమత్తులో మునుగుతున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. అలాగే మిషన్ భగీరథ పైపులు చాలా చోట్ల లేకెజీలు కావడంతో కూడా త్రాగు నీరు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పైప్ లైన్ లికేజీ మరమ్మతులు చేయకుండా మిషన్ భగీరథ అధికారులు కూడా నిర్లక్ష్యం వహిస్తున్నారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో ముఖ్యంగా త్రాగు నీటి సమస్య తీవ్రంగా ఉందని, గ్రామ ప్రజల సమస్యలను తీర్చుడం కొరకు ప్రత్యేక అధికారులను నియమిస్తే, సమస్యలపై అసలే శ్రద్ధ చూపకుండా నిర్లక్ష్యం వహించడం సమాంజసం కాదన్నారు. త్రాగు నీటి సమస్య పై మిషన్ భగీరథ డిఇ కి చరవాణిలో సమాచారం అందించగా త్రాగు నీటి సమస్యను పరిష్కరిస్తామని చెప్పి ఇప్పటి వరకు ఇంకా త్రాగు నీటి సమస్యను పరిష్కరించలేదు. ఇలా ఉంది అధికారుల పనితీరు.. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ అధికారులు, ప్రత్యేకాధికారి వెంటనే స్పందించి 10 వ వార్డులో త్రాగు నీరు అందించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## ఇందూర్ బ్లడ్ బ్యాంకు సెంటర్ ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

(మొదటిపేజీ తరువాయి..)

ప్రాణాన్నే నిలబెట్టవచ్చు అని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తికి ఓటు హక్కుతో పాటు, రక్తదానం బాధ్యత గా తీసుకొని ప్రతి మనిషి సంవత్సరానికి ఒకసారి రక్తదానం చేయాలనీ, అత్యవసర సమయాలలో బ్లడ్ మరియు బ్లడ్ కాంపొనెంట్స్ సేవలు ఈ బ్లడ్ బ్యాంకు ద్వారా ప్రజలకు ఉపయోగకరంగా అందుబాటులో ఉంటుందని అన్నారు,ఈ కార్యక్రమంలో ఇందూర్ బ్లడ్ బ్యాంకు యాజమాన్యం డా. దామోదర్ రావు, డా. శ్రీశైలం గారు, డా. శివప్రసాద్, డా, రాజేష్, డా. జీవన్ రావు, డా. వినయ్ శ్రీవాణి ధన్ పాల్, డా. రాఘవేంద్ర స్రవంతి గారు, కార్పొరేటర్స్ భైకన్ మధు, ప్రభాకర్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాచీనకట్టడాలను పరిరక్షించుకోవాలి

### కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కామారెడ్డి, మార్చ్ 1, ( ప్రజాజ్యోతి )**

ప్రాచీన కట్టడాలను పరిరక్షించుకోవలసిన బాధ్యత అందరిపై ఉందని కామారెడ్డిజిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. రాజంపేట మండల కేంద్రంలో శుక్రవారం మెట్ల బావిని పరిశీలించి మాట్లాడారు. ప్రాచీన కాలంలో నిర్మించిన బావి శిథిలావస్థకు చేరుకోవడంతో దానిని దాతల సహకారంతో బాగు చేయిస్తామన్నారు. పూడిక తీస్తే భూగర్భ జలాలు ఈ ప్రాంతంలో పెరిగే అవకాశం ఉందని సూచించారు. శ్రమదానం చేయడానికి స్వచ్చంద సంస్థలు, మహిళా సంఘాల ప్రతినిధులు, దాతలు ముందుకు రావాలన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన సేవా కేంద్రాలను సత్వరమే నెలకొల్పాలి

(మొదటిపేజీ తరువాయి..)

సేవా కేంద్రాలను అందుబాటులోకి తేవాలన్నారు. ఈ కేంద్రాలు శాశ్వత ప్రాతిపదికన పనిచేసే అవకాశాలు ఉన్నందున, ఇంటర్నెట్ సదుపాయంతో కూడిన కంప్యూటర్ ఏర్పాటు చేస్తూ, డేటా ఎంట్రీ ఆపరేటర్ ను నియమించాలని అన్నారు. వచ్చే సోమవారం నాటికి అన్ని చోట్ల సేవా కేంద్రాలు అందుబాటులోకి వచ్చి పనితీరు ప్రారంభం కావాలని స్పష్టమైన గడువు విధించారు. కార్యాలయాల పని దినాలలో ప్రతి రోజు ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు సేవ కేంద్రాలు తెరిచి ఉంచాలన్నారు. ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకోలేకపోయిన వారి కోసం కొత్తగా దరఖాస్తులు చేసుకునేందుకు వీలుగా అభయహస్తం దరఖాస్తు ఫారాలను ప్రజాపాలన సేవా కేంద్రాలలో అందుబాటులో ఉంచాలన్నారు. అదేవిధంగా సరైన రీతిలో వివరాలను పొందుపర్చలేకపోయిన దరఖాస్తుదారుల వివరాలను సరిచేస్తూ ఆన్లైన్లో అప్ డేట్ చేసేలా చర్యలు తీసుకోవాలని సీ.ఎస్ సూచించారు. ముఖ్యంగా వంట గ్యాస్ ఏజెన్సీ పేరు, వినియోగదారుడి నెంబరు, రేషన్ కార్డు వివరాలు, మొబైల్ నెంబరు తదితర వాటిని సరిచేస్తూ ఆన్లైన్లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

### టెన్త్, ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలిలి

కాగా, ప్రస్తుతం కొనసాగుతున్న ఇంటర్మీడియట్ తో పాటు, త్వరలో ప్రారంభం కానున్న పదవ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి సూచించారు. ఏ చిన్న తప్పిదాలు, అవాంఛనీయ ఘటనలకు సైతం తావులేకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రాలలోకి సెల్ ఫోన్లను అనుమతించకూడదని, కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా గట్టి చర్యలు చేపట్టాలన్నారు. నిర్లక్ష్యానికి తావిస్తూ, అక్రమాలకు ఆస్కారం కల్పించే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణ తీరును అనునిత్యం సమీక్షిస్తూ, పరీక్షలు ముగిసేంత వరకు ఎంతో జాగరూకతతో వ్యవహరించాలని కలెక్టర్లకు సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, కాపీయింగ్ జరిగేందుకు అవకాశం ఉన్న సెంటర్ల వద్ద అదనపు సిబ్బందిని నియమించాలని పోలీస్ కమిషనర్లు, ఎస్పీలకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ట్రైనీ ఐ.పీ.ఎస్ చైతన్య, జిల్లా ఇంటర్ విద్యాధికారి రఘురాజ్, జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్, ఆర్టీసీ ఆర్.ఎం జాన్ రెడ్డి, ట్రాన్స్కో ఎస్.ఈ రవీందర్, డీ.ఎస్.ఓ చంద్రప్రకాష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

# హరితహారంలో విషపు మొక్క

(మొదటిపేజీ తరువాయి..)

ఒక రకంగా చెప్పాలంటే భూమి మీద పెరిగే విషపు మొక్క అది. దాని పేరు కోనో కార్పస్, ప్రజా శ్రేయస్సు పై కనీస ఆలోచన లేని గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ హరితహారం పేరుతో విస్తృతంగా కోనో కార్పస్ మొక్కలను రాష్ట్రవ్యాప్తంగా నాటింది. అది నిషేధిత మొక్క అని తెలిసినప్పటికీ కూడా విచ్చలవిడిగా ఎక్కడపడితే అక్కడ రాష్ట్రం మొత్తం గత ప్రభుత్వ ఆధ్వర్యంలోనే నాటారు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా తయారైంది ఇప్పుడు పరిస్థితి, వాతావరణ సమస్యలు, ప్రజలకు అనేక రకాల వ్యాధులకు కారణం కలిగి, జీవరాశులకు ఇబ్బందికరంగా మారుతుంటే, నిద్ర నుండి లేచిన పిచ్చోడిలా లబోదిబో అని మొత్తుకుంటే ప్రయోజనం ఏముంటుంది. గ్రేటర్ హైదరాబాద్ నుంచి మారుమూల పల్లెల దాకా ఇప్పుడు ఆ మొక్కలు విస్తృతంగా పెరిగిపోయాయి. ఆ మొక్కలు నాటేందుకు ఎంత ప్రయాసపడ్డారో, ఎన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారో, తొలగించేందుకు కూడా అంతటి ప్రయాస పడాల్సిన పరిస్థితి ఏర్పడింది అవగాహన లేని అధికారులు పాలకులతో.. ఇప్పటికైనా అధికాకారులు స్పందించి పల్లె ప్రకృతి వనాలల్లో ఉన్న కోనో కార్పస్ వంటి విషపూరిత మొక్కలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

# గిరిజన కళాశాల వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 01:** 36వ డివిజన్ లొ గిరిజన కళాశాల వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గారు హాస్టల్లో మధ్యాహ్నం భోజనం, మంచినీరు, బాత్రూమ్ మౌలిక సౌకర్యాలను పరిశీలించిడం జరిగింది, విద్యార్థులతో మాట్లాడి వసతి గృహంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు, విద్యార్థులు హాస్టల్లో కనీసం మౌలిక సౌకర్యాలు లేవని, భోజనం సరిగా ఉండటం లేదని రోజు ఒకే కర్రీ తో తింటున్నాం అని, మొఖాలు కడుక్కోవడానికి కూడా నీళ్లు లేవని 120 మందికి ఒక చిన్న వాటర్ ట్యాంక్ ఉందని అది మున్సిపల్ వాటర్ రాక నానా ఇబ్బందులు పడుతున్నాం అని, బాత్రూంలలో భరించలేని వాసనా వస్తుందని, ఎమ్మెల్యే కి తమ గోడును చెప్తూ వాపోయారు, ఎమ్మెల్యే గారు వెంటనే గిరిజన వెల్ఫేర్ ఆఫీసర్ తో ఫోన్ లొ మాట్లాడుతు హాస్టల్లో కనీస మౌలిక సౌకర్యాలు లేవని, విద్యార్తులకు మేను ప్రకారం భోజనము పెట్టాలని బాత్రూమ్ అధ్వనంగా ఉన్నాయని, స్నానాలకు మంచినీటి కొరత విటన్నిటిపైన



దృష్టి పెట్టి వారం రోజుల్లో విద్యార్థులకు కనీస మౌలిక సౌకర్యాలు ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు,లేని యెడల తగిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు, త్వరలో ఈ సమస్యలు పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలొ కార్పొరేటర్లు మాస్టర్ శంకర్, సుదీర్, ప్రవళిక బిజెపి నాయకులు ప్రభాకర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించిన జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్

**కామారెడ్డి, మార్చ్ 1, ( ప్రజాజ్యోతి )**

కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రంలోని శివరాం మందిర్ రోడ్డులో శుక్రవారం గృహజ్యోతి పథకంలో భాగంగా జీరో విద్యుత్ కరెంట్ బిల్లును జడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ ఏడిఈ కిరణ్ చైతన్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ ప్రభుత్వం



ఇచ్చిన హామీలో భాగంగా గృహజ్యోతి పథకాన్ని మార్చి నెల నుండి అమలు చేసిందని 200 యూనిట్ల లోపు విద్యుత్ ను ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలలో నాలుగు హామీలను అమలు పరచడం జరిగిందని జెడ్పిటిసి తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ గారికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు జెడ్పిటిసి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కానుగంటి శారద నాగరాజు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంతరెడ్డి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు సీతారాం మధు, కొండా రాములు, ఎంపీ ఓ తిరుపతిరెడ్డి, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ



(ప్రజాజ్యోతి నందిపేట్)
నందిపేట్ మండలంలోని లక్కంపల్లి గ్రామంలో భారీ హనుమాన్ విగ్రహ ఏర్పాటు కొరకు శుక్రవారం గ్రామస్తులు భూమి పూజ చేసారు. ప్రజల కోరిక మేరకు విగ్రహ ఏర్పాటు కొరకు భూమి విరాళంగా ఇవ్వడమే కాకుండా తన స్వంత డబ్బులతో విగ్రహాన్ని తయారు చేయిస్తున్న మాజీ సర్పంచ్ ప్రసాద్ రావు దంపతులను గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు....ఇట్టి కార్యక్రమంలో నాయకులు మోహన్ రావు, ఎంపీటీసీ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ భోజన్న, రాజు, కాడెన్న, శ్రీకాంత్, సురేష్,సాగర్, సుదర్శన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరికలు...



రుద్రూర్, మార్చ్ 1(ప్రజా జ్యోతి) :
రుద్రూర్ మండలంలోని రాయకూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ తెరాస సీనియర్ కార్యకర్త అగు కొర్వ శ్యామ్ గురువారం రాత్రి బాన్సువాడలో ఏర్పాటు చేసిన బీజేపి సభలో ఎండల లక్ష్మినారాయణ, వెంకట్రామరెడ్డి జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే, అరుణక్క సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సుధాకర్ గౌడ్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్న పొలిసులు

బోధన్ మార్చ్1(ప్రజా జ్యోతి )
అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను గురువారం రాత్రి పట్టుకున్నట్లు ఈ రోజు ఉదయం బోధన్ సీఐ వీరయ్య తెలిపారు. నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం మంజీరా పరివాహక ప్రాంతం మండలంలోని సిద్ధాపూర్, కండ్గావ్ గ్రామల నుండి బోధన్ వైపుగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మెరకు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీనివాస్ క్యాంప్ వద్ద పట్టుకున్నట్లు సీఐ వీరయ్య తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరైనా ఇసుక, మొరం అక్రమంగా తరలిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## స్మశాన వాటికలో భూమి పూజ చేసిన పద్మశాలిలు

ముప్కాల్ ప్రజాజ్యోతి మార్చ్ 01:
మండల కేంద్రం లోని పద్మశాలి స్మశాన వాటికలో వైకుంఠ దామలకు శుక్రవారం భూమి పూజ చేయడం జరిగింది. ఈ వైకుంఠ దామలకు ఎంపీ అరవింద్ నిధుల నుండి నాలుగు లక్షలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో పద్మశాలి సంఘ ఉపాధ్యక్షులు శీను, రఘు, సెక్రటరీ లు దినేష్, నరేష్ లు,పెంటు గంగాధర్, రవీందర్, కమలాకర్, రవి,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి అరవింద్ కు లేదు



నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 01:
ఈ సందర్భంగా మాట్లాడుతూ పది సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి దేశ సంపదను పూర్తిగా నిర్వీర్యం చేసిందని ,కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన ఫ్యాక్టరీలను బిజెపి మూసివేసిందని, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించకుండా ఉన్న ఉద్యోగులను కూడా ఉద్యోగాల నుండి తీసివేస్తూ నిరుద్యోగులుగా మార్చే ప్రక్రియ బిజెపి చేసిందని ఆయన అన్నారు.2018లో పార్లమెంటు ఎన్నికలకు ముందు బోధన్ నుండి మెట్పల్లి వరకు బోధన్ షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తానని, చెరుకు రైతులకు మాట ఇస్తూ పాదయాత్ర చేసిన అరవింద్ ఈ నాలుగున్నర సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వంతో గాని రాష్ట్ర ప్రభుత్వం గానీ ఏ రోజు కూడా ఎందుకు బోధన్ షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధాలను విషయం మాట్లాడలేదని ఆయన ప్రశ్నించారు. అదేవిధంగా పసుపు రైతులకు ఎన్నికల్లో బాండ్ పేపర్ రాసి ఇచ్చిన విధంగా పసుపు బోర్డు ఎందుకు తీసుకురాలేదని, పసుపు బోర్డు విషయం కేవలం పేపర్ ప్రకటనలకు మాత్రమే పరిమితమైందని, ఆచరణలో ఇప్పటివరకు మొదలు కాలేదని కేవలం ప్రజలను మభ్యపెట్టడానికి అబద్ధపు మాటలు మాట్లాడుతున్నారని ఆయన అన్నారు.పసుపు ధర 14 వేల రూపాయలు కేవలం మా వల్లనే పలుకుతుందని అరవింద్ మాట్లాడడం విడ్డూరంగా ఉందని గతంలో రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు క్వింటాల్ పసుపు 17 వేల రూపాయలకు వెళ్లడం జరిగిందని, ఇది బిజెపి నాయకులు ఎంపీ అరవింద్ గుర్తు చేసుకోవాలని ఆయన అన్నారు .అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిజామాబాద్ జిల్లాలో 60 వేల ఎకరాల పసుపు సాగు భూమి ఉంటే ప్రస్తుతం పసుపు సాగు చేసే భూమి 22 వేల ఎకరాలకు పడిపోవడం బీజేపీ పాలనకు నిదర్శనం అని ఆయన అన్నారు. మైక్ దొరికింది కదా అని కేవలం కాంగ్రెస్ పార్టీని తిట్టడం ఇష్టం వచ్చింది మాట్లాడడం సరికాదని ప్రజలకు పనికొచ్చే పనులు చేయాలని ఎంపీ అరవింద్ కు అదే విధంగా ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డికి హితవు పలికారు. నిన్న మొన్నటి వరకు బిజెపితో సంబంధం లేని రాకేష్ రెడ్డి ఇప్పుడు బోధన్ వెళ్లి సుదర్శన్ రెడ్డి గారి పై మాట్లాడటం తగదని, ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు సేవ చేసిందని సుదర్శన్ రెడ్డి గారు ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల మనిషిగా పేరు పొందిన వ్యక్తి అని, కానీ కేవలం స్వార్థాల కొరకు రాజకీయాల్లోకి వచ్చి ఎమ్మెల్యేగా ఒకసారి ఎన్నికైన రాకేష్ రెడ్డి కాంగ్రెస్ పై మాట్లాడడం ఆయన అవివేకానికి నిదర్శనమని ఆయన అన్నారు .బిజెపి కేవలం మతాలతో యువకుల మధ్య చిచ్చులు పెడుతూ యువతను మతం పేరుతో రెచ్చగొడుతుందని ఆయన అన్నారు .రాహుల్ గాంధీ గారు భారత్ జూడో యాత్ర దేశంలో జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా చేస్తున్నారని, దేశంలో న్యాయం నిలబడాలని అన్ని వర్గాల ప్రజలు అన్ని కులాల ప్రజలు అన్ని మతాల ప్రజలు సమానమేనని, ప్రజలందరూ ఏకం కావాలని రాహుల్ గాంధీ గారు పాదయాత్ర చేస్తున్నారని ఈ సందర్భంగా వివరించారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, భక్తవత్సలం ,జిల్లా NSUI అధ్యక్షులు వేణురాజ్, రాష్ట్ర ఎన్ఎస్యుఐ ప్రధాన కార్యదర్శి విపుల్ గౌడ్, రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు జావేద్ అక్రమ్, పిసిసి మాజీ కార్యదర్శి రాంభూపాల్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సుధాకర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ ,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గంగారెడ్డి, కైసర్, నరేందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# సాలూరలో ఘనంగా మాదిగ అమరవీరుల సంస్మరణ సదస్సు

బోధన్ ,,మర్చ1(ప్రజా జ్యోతి)
సాలూర మండల కేంద్రంలో శుక్రవారం టీ–ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా మాదిగ అమరవీరుల సంస్మరణ సదస్సును ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగ రాష్ట్ర నాయకులు దప్పుల చంద్రయ్య మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధనలో అసువులు బాసిన అమరవీరుల ఆత్మ శాంతి చేకూరాలంటే కేంద్రం ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం మాదిగ మేధావుల ఫోరం జిల్లా నాయకులు లింబూరి లక్ష్మణ్ మాట్లాడుతూ అణగారిన వర్గాలకు సమాన ప్రాతినిధ్యం కావాలంటే ఎస్సీ వర్గీకరణ ఒక్కటే మార్గమని అన్నారు.కావున తప్పనిసరిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు.అనంతరం మాదిగ అమరవీరుల



చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో నాయకులు చంటి, లక్ష్మయ్య, సుభాష్, సాయికుమార్, రవి, చందు, రాజు,దిలీప్ తదితరులు పాల్గొన్నారు.అదేవిదంగా బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరాస్తలొ mrps జిల్లా కమిటి అద్వర్యములొ మాదిగ అమరావీరులకు నివళులు అర్పిచారు

## వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చుడలి



బోధన్ (ప్రజా జ్యోతి),మార్చ్ 01 :
రాబోయే వేసవికాలంలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని బోధన్ మండల అభివృద్ధి అధికారి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శంకర్ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా, పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి బోరు మోటర్లను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. వేసవికాలంలో ప్రజలకు త్రాగునీటి సమస్య రాకుండా ఉండేందుకు కాలనీలలో నీటి పొదుపుపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీఓ గౌస్ ఉద్దీన్, సూపరిటెండ్ శ్రీనివాస్, ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మూడు విప్లవ పార్టీల విలీనం సందర్భంగా జరిగే ఐక్యతా మహాసభను జయప్రదం చేయండి

నిజామాబాదు అర్బన్
ప్రజాజ్యోతి మార్చ్ 01:
పీసీసీ సిపిఐ ఎం ఎల్ ), సిపిఐ ఎం ఎల్ ) రివల్యూషనరి ఇనిషియేటివ్, సిపిఐ ఎం ఎల్ ప్రజాపంథా మూడు పార్టీల విలీనం సందర్భంగా 2024 మార్చి 3,4,5 తేదీల్లో ఖమ్మంలో జరిగే ఐక్యతా మహాసభను జయప్రదం చేయాలని పోస్టర్లను సిపిఐ ఎం ల్ ప్రజాపంథా నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో ఎన్.ఆర్ భవన్, కోటగల్లిలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ ఎం ల్ ప్రజాపంథా నగర కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ... అభివృద్ధి చెందుతున్న దేశ పెట్టుబడిదారీ విధానం విసిరే సవాళ్లను అధిగమించడానికి కమ్యూనిస్టు విప్లవోద్యమం సైతం మార్పులు చేసుకోవాల్సి ఉందన్నారు. ఫాసిస్టు శక్తులకు వ్యతిరేకంగా పోరాడటానికై దేశవ్యాప్తంగా ఒక




శక్తివంతమైన సైతాంతిక, రాజకీయ, ఆర్థిక మరియు సాంస్కృతిక ఉద్యమాన్ని నిర్మించాలన్నారు. ఆ కృషి కొనసాగింపే మూడు పార్టీల ఐక్యత అని అన్నారు. 14 రాష్ట్రాలలో, వివిధ స్థాయిలలో పనిచేసే సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథా, పీసీసీ సీపీఐ (ఎం.ఎల్), సీపీఐ(ఎం.ఎల్) ఆర్.ఐ మూడు పార్టీలు కలిసి చర్చించుకుని ఒక అవగాహన ఏర్పరచుకొని ఐక్యం కావాలని నిర్ణయించుకున్నాయన్నారు. 2024 మార్చ్ 3 న ఖమ్మంలో వేలాది మందితో భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. 4, 5 తేదీల్లో ప్రతినిధుల సభ ఉంటుందన్నారు. ఈ మహాసభలకు వివిధ రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు. ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వేలాదిమంది తరలివస్తున్నారన్నారు. పార్టీ శ్రేణులు విప్లవ అభిమానులు జయప్రదం చేయాలని, ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు ఐక్యతా మహాసభకు మద్దతు తెలియజేయాలని కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే.సంధ్యారాణి పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే.గణేష్,ఇఫ్టు జిల్లా నాయకులు విటల్, లింగం తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ ఆధ్వర్యంలో ఫంక్షన్ హాల్ నిర్మాణానికి తీర్మాణం



**నవీపేట ,ప్రజాజ్యోతి , మార్చ్ -1 .**

నవీపేట మండలం బినోల సొసైటీ ఆధ్వర్యంలో ఫంక్షన్ హాల్ నిర్మాణం చేయాలని పాలక వర్గం తీర్మానించింది . శుక్రవారం సొసైటీ చైర్మన్ మగ్గరి హన్మాండ్లు అధ్యక్షతన జరిగిన పాలక వర్గ సమావేశంలో పలు తీర్మానాలు చేశారు . సొసైటీ పేరిట ఖాళీ స్థలం ఉన్నందున నాబార్డ్ నిధులతో ఫంక్షన్ హాల్ నిర్మాణం చేయాలని నిర్ణయిస్తూ తీర్మాణం చేశారు . అలాగే సంఘం నూతన భవనంలో సంఘ సభ్యుల విజ్ఞప్తి మేరకు ఖాతాల నిర్వహణ , క్యాష్ కౌంటర్ ఏర్పాటు , బంగారం పై ఋణాలు సౌకర్యం కల్పించాలని నిర్ణయిస్తూ తీర్మాణం చేశారు . సమావేశంలో ఉపాధ్యక్షులు ఖాజా ఆశమొద్దీన్ డైరెక్టర్లు అంజాగౌడ్ ,ప్రదీప్ రావు , బాల చందర్ , మనోహర రావు , నవీన్ రావు ,గంగాధర్ , సంపుర్ణ మెట్టు సాయన్న , సీఇవో రమేశ్ పాల్గొన్నారు.

# కేజిబీవీ పాఠశాలను తనిఖీ చేసిన విద్యాశాఖాధికారి



**మాక్లూర్,ప్రజాజ్యోతి,మార్చి 01**

మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా విద్యశాఖధికారి దుర్గాప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వంట గది,స్టోర్ రూం మరియు విద్యార్థుల యొక్క తరగతులను సందర్శించి 10వ,తరగతి యొక్క విద్యార్థుల ప్రి ఫైనల్ పరీక్షలకు సంబందించిన సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు.అలాగే ద్వితీయ సంవత్సరం విద్యార్థులను కలిసి పరిక్షల గురించి అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు.అలాగే వేసవి కాలంలో తగు జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఇంఛార్జి స్పెషల్ ఆఫీసర్ సవిత,ఉపాధ్యాయులు,తదితరులు,పాల్గొన్నారు.

# త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

## డిపీఓ సి హెచ్ తరుణ్ కుమార్



**మాక్లూర్,ప్రజాజ్యోతి,మార్చి 01**

మాక్లూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ కూమార్ త్రాగునీటి సమస్య ఎద్దడిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. వేసవి కాలంలో ప్రజలకు త్రాగునీటీ సమస్య లేకుండా చూడాలని గ్రామ పంచాయతీ సెక్రేటరీ లకు సూచించారు.త్రాగునీరు సమస్య ఉంటే 15వ, ఫైనాన్స్ కమిషన్ ద్వారా స్పెషల్ డేవలప్మెంట్ ఫండ్ స్థానిక ఎమ్మెల్యే నిధులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ క్రాంతి, ఎంపీఓ శ్రీనివాస్,ఆర్డబ్లుఎస్ ఏఈ గోపాల్, మండల వ్యవసాయ అధికారి పద్మ, పంచాయతీ కార్యదర్శులు యెండల రాజేష్ ,రమేష్, మోహన్, దినేష్, జులేఖ, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ భవానీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఫైల్స్ పంపిణీ...



**రుద్రూర్, మార్చ్ 1 (ప్రజా జ్యోతి) :**

లయన్స్ క్లబ్ ఆఫ్ భవాని ఆధ్వర్యంలో లయన్ పావులూరి వెంకటేశ్వరరావు వారి సహకారంతోరుద్రూర్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ బాలుర పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ఫైల్స్ లను పంపిణీ చేశారు. అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులకు చల్లని మిక్స్ ఫ్రూట్ జ్యూస్ ను కూడా అందించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ..లయన్స్ క్లబ్ ఆఫ్ భవాని వారి పరిధిలో ఎన్నో స్కూల్స్ ఉండగా రుద్రూర్ స్కూల్ ని ఎంచుకొని విద్యార్థిని, విద్యార్థులకు విలువైన ఫైల్స్ ని విద్యార్థుల ముఖ్యమైన సర్టిఫికెట్లు భద్రపరచుకోవడాని కొరకు ఇంత దూరం వచ్చి వారికి ఇవ్వడం నాకు ఎంతో గర్వంగా ఉందన్నారు. అదే విధంగా రాబోయే యాన్యువల్ ఎగ్జామ్స్ లో పిల్లలు 10వ తరగతి పరీక్షలలో 10/10 జీపీఏ సాధించిన వారికి ఒక్కొక్కరికి ఐదువేల చొప్పున పారితోషకం కూడా ఇస్తానని వారు మాట ఇవ్వడం విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపడం ఎంతో సంతోషంగా ఉందని లయన్ పారూరి వెంకటేశ్వరరావుకు, భవాని క్లబ్ మెంబర్స్ అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ భవాని అధ్యక్షులు లయన్ ఎం.సాయిబాబా గౌడ్, కార్యదర్శి పల్లెంపాటి శ్రీధర్, సభ్యులు అంతయ్య, పాఠశాల అధ్యాపక సిబ్బంది కే.శంకర్, జి.రాములు, బి.గంగారాం, టి.రామగౌడ్,పి.రాములు, డి.కవిత, ఆర్.సాయిబాబా, పుల్లారెడ్డి, రజిని, సోఫియా, అంబర్ సింగ్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షల్లో ఒకరిపై మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు....

## 664 మంది గైర్ హజర్



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మార్చ్ 01:**

శుక్రవారం జరిగిన మొదటి సంవత్సరం ఇంగ్లీషు పరీక్షల్లో జిల్లాలో ఒకరిపై మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు కాగా, 664 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్ హాజరు అయ్యారని జిల్లా ఇంటర్ విద్య అధికారి శ్రీ రఘురాజ్ తెలియజేశారు. జిల్లాలో ఈరోజు 96.3% విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. మొత్తం 57 పరీక్ష కేంద్రాలకు గాను జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ, స్క్వాడ్ ల ఆధ్వర్యంలో 51 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించామని తెలియజేశారు. జిల్లా ఇంటర్ విద్య అధికారి శ్రీ రఘురాజ్ శుక్రవారం నిజామాబాద్ బాలుర కళాశాల ఏ, బీ సెంటర్లను, విశ్వశాంతి జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని, అలాగే వర్నిలోని మోడల్ కాలేజ్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు. జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు శ్రీ రవికుమార్, శ్రీ రజియుద్దిన్ అస్లాం, శ్రీ దేవరామ్ లు 8 పరీక్ష కేంద్రాలను, హైపవర్ కమిటీ డాక్టర్ చిరంజీవి ఆధ్వర్యంలో ఏడు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించారు. అలాగే ఫ్లయింగ్ స్క్వాడ్లు 24 పరీక్ష కేంద్రాలను, సిట్టింగ్ స్క్వాడ్ లు 8 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారని తెలియజేశారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులూ లేకుండా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఇంటర్ విద్యా అధికారి శ్రీ రఘురాజ్ తెలిపారు.

# కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**కామా రెడ్డి, మార్చి 1, (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం లోని మహమ్మద్ నగర్ మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘం గున్కల్ సొసైటీ కళ్యాణ మండపంలో నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులు ను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు శుక్రవారం పంపిణీ చేశారు అనంతరం ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్ద పీట వేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో పార్టీలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని తెలిపారు.. మొన్న జరిగిన చేవెళ్ల సభలో రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను ప్రారంభించామని, అతి త్వరలోనే రైతులకు రుణ మాఫీ చేస్తామని అదేవిధంగా మహాలక్ష్మి పథకంలో భాగమైన మహిళలకు ప్రతి నెల రూ.2500 ఇచ్చే పథకాన్ని కూడా అమలు చేస్తామని తెలియజేశారు. గత బీఆంఎస్ ప్రభుత్వ పాలనలో జుక్కల్ నియోజకవర్గంలో ఒక్క డబుల్ బెడ్రూమ్ ఇళ్ళు కూడా రాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని అన్నారు. హన్మంత్ షిండే పదిహేనేళ్ళు ఎమ్మెల్యే గా పని చేసి జుక్కల్ ను ఏ మాత్రం అభివృద్ధి చేయలేదని, నియోజకవర్గంలో రోడ్లు, స్కూల్స్, హాస్పిటల్స్ ఇలా ఏవి చూసినా దుర్భరమైన పరిస్థితుల్లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బిచ్కుందలో ఎన్నికల కు ముందు హడావిడిగా సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తానని రోడ్డు తవ్వి వదిలేయడంతో రోడ్డు పక్కన షాపులు నడుపుకుంటున్న వారు, రోడ్ల మీద వెళ్లే ప్రజలు దుమ్ము ధూళితో నానా అవస్థలు పడుతున్నారని అన్నారు. తాను ఎమ్మెల్యే గా గెలిచాక ఈ సమస్యకు పరిష్కార మార్గాన్ని చూపించానని అతి త్వరలోనే పనులు మొదలవుతాయాని ప్రజలకు హామీ ఇచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేసి తీసుకొచ్చిన మిషన్ భగీరథ పథకం విఫలం అయ్యిందని. జుక్కల్ నియోజకవర్గానికి మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడంతో ప్రజలు త్రాగు నీటి సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు.. నియోజకవర్గ వ్యాప్తంగా సర్వే చేసి చూస్తే ప్రజలకు త్రాగు నీరు అందించడానికి సుమారు 500 బోర్లు వేయాల్సి వస్తుందని తెలిపారు. అయినప్పటికీ ఎండాకాలంలో ప్రజలకు త్రాగు నీటి ఇబ్బందులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని ప్రతి ఇంటికి త్రాగు నీరు అందిస్తామని భరోసా ఇచ్చారు.

# ముగిసిన అపురూప వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**మాక్లూర్,ప్రజాజ్యోతి,ఫిబ్రవరి 29**

మాక్లూర్ మండలం మామిడిపల్లి శ్రీ అపురూప వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వారం రోజుల పాటు అంగరంగా వైభవంగా జరిగి అట్టహాసంగా ముగిసాయి.స్వామి వారికి ప్రతి రోజు ప్రత్యేక కార్యక్రమాలతో దూపదీప నైవేద్యలు కొనసాగాయి.యాగశాలర్చనలు భక్తులందరిని అక్కటుకున్నాయి. శ్రీ వారి కల్యాణ మండపంలో రోజు కళ ప్రదర్శనాలు,పౌరాహిక నృత్య ప్రదర్శనలు వంటి కార్యక్రమలు నిర్వహించారు.చివరి రోజు పురస్కరించుకొని శాంతి పాఠము,శ్రీ లక్ష్మినారాయణ ఇష్టి, చక్రస్నానము,సాయంకాల సమయంలో శ్రీ పుష్ప యాగం, పల్లకి సేవ,సప్తావరనము, మహాదాసిర్వచనమ్,వంటి కార్యక్రమలు జరిగాయి. మధ్యాహ్న సమయంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అమృత లత, రమాదేవి,ప్రభ దేవి, శ్రీనివాసరెడ్డి,రమణ రెడ్డి, స్థానికులు,పాల్గొన్నారు.

# 41వ జాతీయ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలలో సుద్ధపల్లి గురుకుల పాఠశాల క్రీడాకారులకు బంగారు పథకాలు:



**నిజామాబాద్ అర్బన్ ప్రజా జ్యోతి మార్చ్ 01:**

21 నుండి 25 వరకు బీహార్ రాష్ట్రం పాట్నాలో జరిగిన 41వ జాతీయ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలలో ఫైనల్ మ్యాచ్ లో తెలంగాణ రాష్ట్ర బాలికల జట్టు కేరళ జట్టుపై 10-09 పరుగుల తేడాతో విజయం సాధించడంలో సాంఘిక సంక్షేమ పాఠశాల సుద్దపల్లి క్రీడాకారులు గోక సాత్విక గోక శ్రావిక లు కీలకపాత్ర పోషించి బంగారు పతకాలు అందుకున్నట్లు సుద్దపల్లి ప్రిన్సిపల్ గోదావరి తెలిపారు , ఈ సందర్భంగా గోక శ్రావిక, గోక సాత్విక లను అభినందించారు

ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ దీప్తి వాణి ,జూనియర్ వైస్ ప్రిన్సిపల్ వనిత ,స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ నల్లూరి లత, జొన్నపల్లి మౌనిక, సాఫ్ట్ బాల్ అకాడమీ కోచ్ వేముల మౌనిక మరియు స్కూల్ స్టాఫ్ అభినందించారు.

# శ్రీ భగలాముఖి అమ్మవారి క్యాలెండర్ ఆవిష్కరణ

**కామా రెడ్డి, మార్చి 1, (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఈ రోజు ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రంలో స్వయం సిద్ధ క్షేత్రంగా వెలసిల్లిన శ్రీ భగలాముఖి అమ్మవారి క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ప్రతి నెల రెండవ అష్టమి రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఆలయాన్ని దర్శించుకుని అమ్మవారి కటాక్షానికి పాత్రులు కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకుడు,ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ అతిమాముల రామకృష్ణ,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,ఎర్రం విజయ్, ఐవిఎఫ్ యువజన విభాగం రాష్ట్రం ఉపాధ్యక్షుడు కొండ శైలేందర్,ఎస్ఆర్ కె కళాశాల ప్రిన్సిపాల్ దత్తాద్రి,పబ్బ వేణు లు పాల్గొనడం జరిగింది.